# సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేత.!




వరంగల్ /రాయపర్తి ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని రైతు వేదికలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న మండలంలోని వీవిధ గ్రామాలకు చెందిన నలభై ఆరు మంది లబ్ధిదారులకు సుమారు 1854000 రూ,,విలువ గల చెక్కులను పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశశ్విని ఝాన్సీ రెడ్డి అందించారు. సకాలంలో ప్రభుత్వం చెక్కులు అందజేస్తుడడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధి అని ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు, వైద్యం ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజురైనా చెక్కులను అందించడం జరిగిందని,రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదర స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వంలో వాళ్ల పార్టీ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలందరిక పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గారి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్ ,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, అధికారులు, లబ్ధిదారులు,పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ దంపతులకు ఘనంగా సన్మానం.



ఖానాపురం ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కుందేనపెల్లి రమేష్ ఇండియన్ ఆర్మీలో 24 సంవత్సరాలు విజయవంతంగా సేవలు అందించి పదవి విరమణ పొందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ సంధ్యారాణి దంపతుల స్వగృహంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిపోతుల వీరస్వామి, భైరబోయిన ఐలేష్, కందిమల్ల బిక్షపతి, కన్నె నరేష్, గడ్డం అనిల్, భూక్య దేవేందర్,పోలీస్ కానిస్టేబుల్ స్విమ్మర్ కన్నే రాజు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి పీఠంలో నేడు సీతారాముల కళ్యాణం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని శక్తి పీఠంలో నేడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు పూజ్యశ్రీ శాంతానంద స్వామి పురోహిత్ తెలిపారు. విశ్వా వాసు నామ సంవత్సరం సందర్భంగా ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం 6: 30 గంటల నుండి ప్రారంభమై ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక శక్తి పీఠంలో నవరాత్రి ఉత్సవాలు, గోమాత కల్యాణోత్సవములతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని భక్తి భావంతో నడుచుకోవాలని ఆయన కోరారు. అంతేకాక నారాయణపేటను ధర్మ నగరిగా మార్చేందుకు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# ఇస్కాన్ బాలాలయ ప్రాంగణంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి):ఇస్తాన్ కరీంనగరం బాలాలయు ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు విశేష స్పందన లభించడమే కాకుండా ప్రాంగణంలో భక్తులు ప్రదర్శించిన కళా నైపుణ్యాలతో భక్తి ఏరులై పారింది. శ్రీమాన్ నరహరి దాస్ ప్రభు ప్రేరణతో నిర్వహించిన భక్తి గీతాలాపన, ఇతిహాసాల పాత్రల వేషధారణ, నాట్యాలకు విశేష స్పందన లభించిందని నిర్వహకులు తెలియజేశారు. శ్రీమద్ రామాయణ సప్తాహంలో భాగంగా శ్రీమాన్ నరహరి దాన్ ప్రభు జీ శ్రీ రామాయణ రసామృత ప్రవచనాలను కొనసాగిస్తూ సుందరకాండ, యుద్ధ కాండలను భక్తకోటికి వివరిస్తూ మార్గనిర్దేశనం చేశారు. ఈ రోజు సాయంత్రం ఈ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చిన భక్తులకు 06 ఏప్రిల్ రోజు సాయంత్రం బహుమతుల ప్రదానం ఉంటుందని నిర్వహకులు తెలియజేశారు. ఈ పోటీల్లో న్యాయ నిర్ణేతలు డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డితో పాటు ఇస్కాన్ సేవా విభాగ బాధ్యులు కన్న కృష్ణ, డా: రాజభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని భక్తులను ప్రోత్సహించారు.

# ఆ చల్లని సముద్ర గర్భం దృశ్య గీతం ఆవిష్కరణ




ఏప్రిల్ 5(వుదయం విలేకరి): మహాకవి దాశరథి జయంతి ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాదావత్ పూర్ణచందర్ నాయక్ నిర్మించిన ఆ చల్లని సముద్ర గర్భం దృశ్య గీతాన్ని శుక్రవారం హైదరాబాదులో ఎమ్మెల్సీ కవిత, దేశపతి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ముందుగా మహాకవి దాశరథి చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం తెలంగాణ జాగృతి యూట్యూబ్ ఛానెల్ లో విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక రచనలు చేశారని తెలిపారు. అగ్నిధార,రుద్రవీణ,మహాంధ్రోదయం వంటి ప్రసిద్ధ రచనలు చేశారని చెప్పారు. నాటి పాలకులు అతన్ని నిజామాబాద్ జైలు లో బంధిస్తే జైలు గోడల మీద పద్యాలు రాశారని అన్నారు. మంచి సాహిత్యం గల అనేక సినిమా పాటలు అందించారని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్



మధిర,ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జయంతి వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే బాబూజీ గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోటా డేవిడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లిమైలవరపు లక్ష్మీ స్వాతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి డేవిడ్, జింకల కోటేశ్వరరావు, షేక్ జాకీర్ హుస్సేన్ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, టీవీ రెడ్డి పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్, మోదుగు బాబు, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి పట్టణ మహిళా నాయకురాలు బాహటం వనజ,బాహటం శ్రీనివాసరాజు, జనార్ధన రావు మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# సేవలను గుర్తించి ఉద్యోగి కి ఘన సన్మానం



వెల్దండ ఏప్రిల్ 5 (వు దయం ప్రతినిధి): మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఇటీవలే జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన రాజేశ్వర్ ను శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు అందర్నీ కలుపుకోయే వ్యక్తి అని పది నెలలో ఇంత అభిమానాన్ని ఇంతలా ఎవ్వరు ఆకట్టుకోలేదని మాజీ సర్పంచ్ సింగిరెడ్డి రామచంద్రారెడ్డి యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి గండికోట రాజు అన్నారు కార్యక్రమంలో కార్యదర్శి అరుణ శోభన్ బాబు యాదవరెడ్డి జైపాల్ రెడ్డి రామచందర్ పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావులు బాబూ జగ్జీవన్ రాం.

## - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ





కోదాడ సూర్యాపేట ఏప్రిల్ 5(వుదయం): భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పి నరసింహ బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవిత కాలం పోరాడి, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు తీసుకపోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి నాగేశ్వరరావు,డి ఎస్పి లు మట్టయ్య, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు,ఆర్ ఐ నారాయణ రాజ్,ఆర్ ఎస్ఐ లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహిళా ఎస్ఐ ఝాన్సిరాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణపై చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకుంది. ఎమ్మెల్యే బొజ్జు



ఖానాపూర్, ఏప్రిల్ 5(వుదయం విలేకరి): ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండలం, దేశంలో ఎక్కడ లేని విధంగా మొట్ట మొదటి సారిగా ఎస్సీ వర్గీకరణ పై చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకుందని, అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్చేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఖానాపూర్ నియోజకవర్గ శాననసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో భారత ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. ఎస్సీ 59 ఉపకులాలకు సమన్యాయం చేకూర్చేందుకు వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపి దేశంలోనే ప్రథమంగా నిలిచామని తెలిపారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ అడుగు జాడల్లో నడచి వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఏప్రిల్ 5(వుదయం విలేకరి): బాబు జగ్జీవన్ రామ్ ఆశయా సాధనకు కృషి చేయాలని పలు సంఘాల నాయకులు అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని శనివారం ఉదయం జన్నారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్, తదితర సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కులరహిత సమాజం కోసం బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, పలు సంఘాలు మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

# పింగిళి కళాశాలలో ఘనంగా జడ్జీవన్ రామ్ జయంతి!



హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిళి కళాశాలలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు కళాశాలలో ఘనంగా నిన్న సాయంత్రం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేసినాడు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర పోరాట యోధుడని అనగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన గొప్ప సామాజిక వ్యక్తులలో ముక్యుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని అధ్యాపకులు డాక్టర్లు అరుణ, సురేష్ బాబు,శ్రీనివాస్, రామకృష్ణరెడ్డి, మధు, రేణుక,సువర్ణ సుజాత, తదితర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# హజరత్ అమినొద్దీన్ ఔలియా దర్శించుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 05 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊర్కొండపేట గ్రామంలోని హజరత్ అమినొద్దీన్ ఔలియా దర్గాను సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తనవంతు సహాయం గా దర్గా లోపల మొత్తానికి టాయిల్స్ (పాలిష్ బండలు ) వేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది..

# దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత బాబూ జగ్జీవన్ రావ్.

## - ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి.

బెజ్జూర్ ఏప్రిల్ 5 ( వుదయం ప్రతినిధి): బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం దళిత జాతి ముద్దు బిడ్డ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్117 జయంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబూ జగ్జీవన్ రావ్ అన్నారు. జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నాం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి. ఒక సామాన్య రైతు కుటుంబం లో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతి దేవి. బీహార్‌లోని షాహా బాద్ ఇప్పుడు భోజ్‌పూర్, జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ ,ఎస్టి మోర్చా అధ్యక్షులు మేస్త్రం రాజారాం, మాజీ సర్పంచ్ గూడా రాకేష్, మాజీ ఎంపిటిసి ఎలాది నారాయణ, బెనికి శ్యాంసుందర్ , చిప్పకూర్తి వెంకటి, డోకే మహేష్ ,లింగం పద్మాకర్ ,పురుషోత్తం ,శ్రావణ్ గౌడ్ నీకూరి రమేష్,శంకర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**- జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బింగి వెంకటేష్**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): స్వతంత్ర సమరయోధులు మాజీ భారత ఉప ప్రధాని మహనీయులు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని అంబేద్కర్ నగర్లో గల స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ మహనీయుని జయంతి ఉత్సవం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన భారతదేశమంతటా ఒక పండగలా ఆ మహనీయుని జయంతి జరుపుకుంటుందని దానికి ఆయన అప్పుడు చేసిన దేశ ప్రయోజనాల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఆయన పడ్డ శ్రమ స్వాతంత్ర సమరయోధులు చెరగని ముద్ర వేసుకొని అలాగే భారత రాజకీయాల్లో మహనీయులు ఉన్నాగాని అట్టడుగు వర్గం నుండి వచ్చి ఎంతోమందికి రాజనీతిని నేర్పి చివరకు భారతదేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగి ఒక దేశభక్తుడైన రాజకీయ నాయకుడు ఎలా ఉండాలో ఆయన స్వయంగా ఆయన పనితీరుతో అందరిని మెప్పించారు అలాగే భౌతికంగా ఆయన మన నుండి దూరమైన సామాజికంగా ప్రతి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రతి పౌరుడు గుండెలో ఇప్పటికీ ఎప్పటికీ చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారన్నారు అలాగే ఇప్పుడు ఉన్న రాజకీయ నాయకుడు ప్రజాప్రతినిధులు ఆయన నడిచిన బాటను అనుసరించి కేవలం పదవుల మోజు కాకుండా ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా నడుచుకోవాలన్నారు దానికి దిక్సూచి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా నాయకులు తిరుమల వాసు నంధవేని మహేష్ కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ కంఠం ఉదయ్ పోతుగంటి శ్రీనివాస్ ఉరుమళ్ళ చరణ్ గిన్నెల శ్రీకాంత్ తోట రాజేష్ బెక్కం అశోక్ దమ్మ సంతోష్ పాతర్ల నర్సయ్య పట్టణ పుర ప్రముఖులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మౌళిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే జారే



ఏప్రిల్ 5 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండలం తిరుమలకుంట మామిళ్ళవారిగూడెం వినాయకపురం హరిజనవాడలలో ఎస్సీ సబ్ ప్లాన్ 68 లక్షల నిధులతో మంజూరైన 14 సీసీ రోడ్లును గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హరిజనవాడలలో మంజూరైన అభివృద్ధి పనులను వివరించారు అనంతరం ఇటీవల జరిగిన వినాయకపురం శ్రీ శ్రీ శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మహిళలను ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలు అందించారు కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏ ఈ అక్షిత , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , మండల స్పెషల్ అధికారి ప్రదీప్ కుమార్ , పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్ , మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు , జూపల్లి రమేష్ , సుంకవల్లి వీరభద్రరావు , జూపల్లి ప్రమోద్ , చిన్నంశెట్టి సత్యనారాయణ , మిండా హరి , వేల్పుల సత్యనారాయణ , గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్టిని కనకం, గడ్డం ఏసు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**- బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన ఎస్పీ**




జగిత్యాల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకులు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలను ఎదురుచూపుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా వ్యవసాయం రక్షణ కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్ రామ్ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారన్నారు మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పి సూచించారు ఆ మహానీయులను స్మరిస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి సురేష్ డి సి ఆర్ బి ఎస్ బి ఐ టి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ రఫీ ఖాన్ రిజ్వాన్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనరేట్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధి గా హాజరై బాబు జగ్జీవన్ రామ్ పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం తపించిన బాబు జగ్జీవన్ రాం విద్యార్థి దశ నుంచే కుల వివక్షపై పోరాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని,ఆయన దళితుల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం పోరాడారని సీపీ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు షేక్,సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ రవి కుమార్ తో పాటు ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు ఇతర పోలీస్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# సమతావాది బాబూజీ గారి 118 వ జయంతోత్సవం



న్యూ శాయంపేట హంటర్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని అంగన్ వాడి ఒకటవ నెంబర్ సేవ కేంద్రం నందు మహనీయుల జయంతి ఉత్సవాలను స్థానిక పెద్దలు కోడం సురేష్ బాబు గారి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి..భారతదేశ లిస్వాతంత్ర్యలి ఉద్యమంలోనూ, స్వరాజ్య స్థాపనలోను ఆధునిక భారత దేశ లినిర్మాణంలి కోసం స్ఫూర్తివంతమైన సేవలు అందించిన భారత దేశ ఉప లిప్రధానమంత్రివర్యులులి డాక్టర్ బాబు జగ్జీవన్‌రావ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి,ఆ అభ్యుదయ నాయకుని స్మృతికి నివాళులు అర్పిస్తూ.. సామాజిక న్యాయ సాధన కోసం అనేక సంస్కరణలను తీసుకువచ్చి తన జీవితమంతా లిసమసమాజ స్థాపనలి కోసం కృషిచేసిన లిబాబూజీలి స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ వారు ఆశించిన సమాజాన్ని నిర్మించడానికి ప్రయాసపడాలని జూపాక వేణు గారు కోరారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి ఒకటవ నెంబర్ సేవా కేంద్రం టీచర్ మంద అనిత గారు, స్కూల్ మెయింటెనెన్స్ సభ్యురాలు కలకోట్ల రజిత గారు, పాఠశాల అభ్యున్నతి కోరే కోడం సురేష్ బాబు గారు, దండోరా ఫౌండర్ సభ్యులు మంద శ్రీనివాసరావు గారు, మెయింటెనెన్స్ విభాగ సభ్యులు కలకోట్ల రవి గారు, మంద మల్లేశం గారు, సుజాత గారు, స్రవంతి గారు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన దాసరి రవి.



పరకాల ఏప్రిల్ల 5 (వుదయం ప్రతినిధి): హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, తన్నీరు హరీష్ రావు టీం దాసరి రవి శనివారం రోజు తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సిద్దిపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



ముధోల్,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి ): బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ముధోల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు తాటేవర్ రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్రానికి మునుపే ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో అతిపిన్న వయస్కుడిగా కేంద్ర మంత్రి బాధ్యతలు నిర్వహించారు. రాజకీయాల్లో రావాలనుకునే యువత జగ్జీవన్ రావ్ ని ఆదర్శంగా తీసుకొని పేద ప్రజల కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, నాయకులు జీవన్, తుకారం, సాయి చంద్, సాయినాథ్, మోచి సంఘం సభ్యులు భూమన్న, అబ్బయ్య, సాయిలు, సురేష్,తదితరులు, పాల్గొన్నారు.

# మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జుబ్బరు రమేష్..**



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 5 : (వుదయం ప్రతినిధి ): మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జుబ్బరు రమేష్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు జరగబోయే భద్రాచలం లో శ్రీ రాముని కళ్యాణం కన్నుల పండుగలా జరుగుతుందని, శ్రీరాముని ఆశీస్సులు మండల ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, భద్రాచలం శ్రీరాముని చంద్రుని వేడుకున్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు...

**- బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారు భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పని చేశారు అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారు దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...



జగిత్యాల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ఆల్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలను నిర్వహించారు శనివారం సంఘం జిల్లా కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం 9 మంది నిరుపేదలకు గొడుగులు పాదరక్షలు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబూ జగ్జీవన్ రాం ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు ఈకార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు నాయకులు ఎండి ఇక్బాల్ యాకూబ్ హుస్సేన్ సింగం గంగాధర్ పుప్పాల నర్సింగరావు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ జిల్లా డివిజన్ మండల గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్...

**- ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలు...**

**- అదనపు కలెక్టర్ బి ఎస్ లత**





జగిత్యాల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల భావి చౌరాస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అధికారులు పురప్రముఖులు దళిత నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా కార్మిక శాఖ మంత్రిగా వ్యవసాయ మంత్రిగా రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు వ్యవసాయ మంత్రిగా పని చేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు రక్షణ మంత్రిగా ఇండో–పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమన్నారు సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయన్నారు సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాన ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు చిన్న తనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని 29 ఏళ్ళ వయస్సులో శాసనమండలి సభ్యునిగా 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాజీ మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి ఆర్డీవో మధుసూదన్ డిఎస్పి రఘు చందర్ మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ అధికారులు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ ఎస్సీ బీసీ ఎస్టీ సంఘ వివిధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం...

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్ఠించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప యోధుడు, మహనీయుడు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతు బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త, వారి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి,129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కన్జర్వేషన్ జోన్‌లో ఇండ్ల నిర్మాణం

- మాస్టర్ ప్లాన్‌లో రోడ్లను సైతం మార్చి వెంచర్‌లుగా చేస్తున్న వైనం
- కన్జర్వేషన్ జోన్‌లో కూడ డాక్యుమెంట్‌లు ఉంటే అనుమతిఇస్తాం
- ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్



కంజర్వేషన్ జోన్‌లో డ్రీమ్ సిటి వెంచర్‌ల నిర్మాణం



డీమ్ సిటిలో ఇళ్ల నిర్మాణం

ఇబ్రహీంపట్నం, ఏఫ్రిల్ 4 వుదయం ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కన్జర్వేషన్ జోన్‌లో ఇండ్ల నిర్మాణం చేస్తున్నారు. హెచ్ఎండిఎ నిబంధనల ప్రకారం కన్జర్వేషన్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు కానీ రెసిడెన్షియల్ ప్లాట్లు కానీ ఉండకూడదు. కేవలం కన్జర్వేషన్ జోన్‌లో పరిశ్రమలకు మాత్రమే ఈ భూములను కేటాయిస్తారు. అందులో పరిశ్రమలకు సంబందించిన నిర్మాణం మాత్రమే జరుగాలి. కానీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కన్జర్వేషన్ జోన్‌లో కూడ ప్లాట్లు చేసి మున్సిపాలిటీ నుంచి అనుమతి తీసుకొని ఇండ్లు నిర్మిస్తున్నారు.

**గ్రీనరి జోన్‌లు కూడ మాయం**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం, మంచాల, హాయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలలో మాస్టర్ ప్లాన్‌లో




మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్

గ్రీనరి జోన్‌లుగా ప్రకటించినప్పటికి రియల్ ఏస్టేట్ దారులు వాటిని కూడ ప్లాట్లుగా చేసి అమ్మేస్తున్నారు. రోజురోజుకి గ్రీనరి జోన్‌లు కూడ మాయమవుతున్నాయి. అందులో ఇండ్ల నిర్మాణాలు కూడ చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వ సంబందిత అధికారులు వీటీ సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శలున్నాయి. అనుమతులు కొన్ని ప్రవేశాలలో ఇవ్వకున్న ఇండ్లు నిర్మించి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ సంబంధిత అధికారులు కన్జర్వేషన్, గ్రీనరీ జోన్‌లో ఇండ్లు నిర్మించడానికి అనుమతులు ఇవ్వకుండా భూములను రక్షించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

**ప్లాట్ల డాక్యుమెంట్లు ఉంటే అనుమతులు ఇస్తాం .. ఇబ్రహీంపట్నం మున్సిపలవ్ కమిషనర్ రవీందర్ సాగర్**

కన్జర్వేషన్ జోన్‌లో కూడ ప్లాటు డాక్యుమెంట్ ఉంటే అనుమతులు ఇస్తున్నామని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ వుదయంకు అన్నారు. స్థానిక సబ్ రిజిష్టర్‌లో కన్జర్వేషన్ జోన్‌లో కూడ రిజిస్ట్రేషన్ అవుతున్నాయి.

# పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ కు ఘన సన్మానం



వరంగల్ ఏప్రిల్ 5 ( వుదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ ఇండియన్ ఆర్మీలో 24 సంవత్సరాలు విజయవంతంగా సేవలు అందించి పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లాకు చెందిన ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన కుందేనపెల్లి బిక్షమయ్య - రాధమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు కుందేనపెల్లి రమేష్. భారతదేశానికి సేవ చేయడం కోసం మొదటి ప్రయత్నంలోనే ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో 2001 మార్చి 20న ఆర్మీలో చేరారు. 2001 - 2025 ( 9 రాపిడ్ ఇంజనీర్ రెజిమెంట్ ) బెంగళూరు కర్ణాటక రాష్ట్రంలో 2001- 2003, జమ్మూ కాశ్మీర్ 2003- 2006, అరుణాచల్ ప్రదేశ్ 2006- 2009, మణిపూర్ 2009- 2012, అలహాబాద్ ఉత్తరప్రదేశ్ 2012- 2017 , బెంగళూర్ కర్ణాటక 2017- 2021, మీరట్ ఉత్తరప్రదేశ్ 2021- 2025, హెడ్ క్వార్టర్స్ మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ అండ్ సెంటర్ బెంగళూర్, కర్ణాటక రాష్ట్రంలో తేదీ 2025 మార్చి 31 రోజున రిటైర్డ్ అవ్వడం జరిగింది. 24 సంవత్సరాలు ఇండియన్ ఆర్మీలో వివిధ హోదాలలో సేవ చేసి పదవి విరమణ పొంది తన సొంత గ్రామమైన రాగంపేట గ్రామ యువత రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమారులు జయఆనంద్, రవీంద్ర ఉన్నారు. రాగంపేట గ్రామ పెద్ద సిరిపోతుల వీరస్వామి మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇండియన్ ఆర్మీలో చేరి 24 సంవత్సరాల సేవ చేయడం అభినందనీయం అన్నారు. భైరబోయిన ఐలేష్ మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో మొట్ట మొదటి సారీ ఇండియన్ ఆర్మీలో చేరిన వ్యక్తి, గ్రామ యువత ఆదర్శంగా తీసుకొని ఎంత మంది పోలీస్ శాఖలో చేరడం జరిగింది. రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ మాట్లాడుతూ ఆర్మీ అగ్నివీర్, పోలీస్ రిక్రూట్మెంట్ కోసం ప్రిపేర్ అవుతున్న యువతకు సలహాలు సూచనలు అందిస్తాను అని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగంపేట గ్రామస్తులు సిరిపోతుల వీరస్వామి , భైరబోయిన ఐలేష్ , కందిమల్ల బిక్షపతి , కన్నె నరేష్ , గడ్డం అనిల్ , భూక్య దేవేందర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్





వరంగల్ ఏప్రిల్ 5 ( వుదయం ప్రతినిధి ) :అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. శనివారం నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రషర్‌లు నడుపాలి

## మైనింగ్ ఏడి నర్సిరెడ్డి

## వుదయం పత్రికతో మాట్లాడిన మైనింగ్ ఏడి



మైనింగ్ ఏడి ఎం. నర్సిరెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏఫ్రిల్ 5 వుదయం ప్రతినిధి : ప్రభుత్వ నిబందనల ప్రకారమే రంగారెడ్డి జిల్లాలో కంకర క్రషర్‌ల యజమానులు నడుపుకోవాలని మైనింగ్ ఏడి ఎం. నర్సిరెడ్డి వుదయం పత్రికతో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం రంగారెడ్డి జిల్లాలో 149 క్వారీలు , కంకర క్రషర్‌లు ఉన్నాయని తెలిపారు. అందులో కంకర, పలుగురాళ్లు, గ్రానైట్, ఎర్రమట్టికి సంబందించిన క్వారీలు ఉన్నాయని తెలిపారు. వీటన్నింటి వల్ల 2024 సంవత్సరంకు గాను ప్రభుత్వం రూ.179 కోట్లు టార్గెట్‌గా ఇస్తే రూ 169కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. సుమారు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేశాని ఈ సంవత్సరం (2025) కు ప్రభుత్వం రూ 200 కోట్లుకు గాను టార్గెట్ విధించవచ్చు అని అది పూర్తి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబందనలకు అతిక్రమించి ఎవరు క్రషర్‌లు నడపవద్దని క్వారీలకు రిన్యూవల్ అనుమతులు లేవని నిబంధనల ప్రకారం నడుపుకోవాలని తెలిపారు. లేని చో వారిపై కేసులు చేస్తామని, జరిమానాలు విధిస్తామని తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ నివాళు లర్పించిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) దివంగత భారత మాజీ ఉప ప్రధానమంత్రి సంఘ సేవకులు భారతరత్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ రాముల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సీసాలో శ్రీ రాముడి విగ్రహాలు



కోదాడ సూర్యాపేట ఏప్రిల్ 5(వుదయం) సీసాలో శ్రీరాముల విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25 వ వార్డుకు చెందిన కూరేళ్ల పోతులూరాచారి వృత్తి రీత్యా కార్పెంటర్ పనిచేస్తూ జీవనం సాగిస్తూ వివిధ రకాల కళాఖండాలను సీసాలలో బంధించడం ఆయన అలవాటు. గతంలో అనేక రకాల రాజకీయ నాయకుల,జాతీయ నాయకుల బొమ్మలను సీసాలో తన ప్రతిభతో బంధించాడు. ఈనెల 6న జరిగే శ్రీరామ నవమి సందర్భంగా బాల రాముడు, శ్రీరాములవారు,లక్ష్మణుడు,సీతాదేవి, ఆంజనేయస్వామి విగ్రహాల బొమ్మలను సీసాలో పెట్టి ప్రదర్శిస్తున్నాడు. ఒక్కొక్క బొమ్మను 20 రోజులు చొప్పున సుమారు 80రోజులు పాటు శ్రమించి ఈ బొమ్మలను తయారు చేయగా ఆయన ప్రతిభను అందరూ ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# దేశ ప్రధాని ని ఏవచనంతో సంభోదించడం సరికాదు

## హిందువుల మనోభావాలను దెబ్బతీయడం అమానుషం



ధర్మపురి,ఏప్రిల్ 05(వుదయం విలేకరి):ప్రధాని మోడీని ఏవచనంతో సంభోదించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని,హిందువుల మనోభావాలను దెబ్బతీయడం అమానుషం అని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు. భాస్కర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజు. భాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో మోడీని పెట్టవయ్యా, పంపవయ్యా అనే వచనాలతో అనుచితంగా మాట్లాడడం సమంజసం కాదని,బీజేపీ పేదవారి విషయంలో అభివృద్ధి చేయక పేదవారిపక్షాన లేదు అని బిజెపి వారి నినాదం జైశ్రీరామ్ అని జై శ్రీరామ్ తప్ప వారికి ఏది లేదు అని హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం అమానుషం అని అన్నారు. మీరు ఒక ప్రభుత్వ విప్ హోదాలో ఉండి భారత ప్రధాన మంత్రి ని ఆల ఏక వచనంతో మాట్లాడడం సరికాదని, జైశ్రీరామ్ అనే పదం ఎవరైనా అనవచ్చు అని, భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్క హిందువు జైశ్రీరామ్ అనే హక్కు ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ అయోధ్య రామ మందిరం నిర్మాణానికి కంకణం కట్టుకొని రామ యాత్ర చేసి అయోధ్య నిర్మాణం అయ్యేదాకా పోరాటం చేసింది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అయోధ్య రామ మందిరం నిర్మాణానికి వ్యతిరేకంగా మీరు లాయర్లను పెట్టి వ్యతిరేకించి వాదించారు. రాముడే లేదు అని రామసేతుకు వ్యతిరేకంగా వాదించారు. మీరు అనండి జైశ్రీరామ్ అని ఎందుకు అనలేకపోతున్నారు అది ఏ పార్టీకి సంబంధం లేదు ప్రతి ఒక్క పార్టీ అనవచ్చు జై శ్రీరామ్ అని ఈ దేశంలో పుట్టిన వారందరూ అనవచ్చు ముందు మీరు మీ 6 గ్యారంటీ లు ఎలా అమలు చేయాలో ఆలోచించండి అని ఎద్దేవా చేశారు.తెలంగాణలో ఎక్కడికి వెళ్ళిన ప్రజల నుండి వ్యతిరేకత మొదలైందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ హిందూ వ్యతిరేకి పార్టీ అని మొన్నటికి మొన్న మీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే కుంభమేళకు పోతే పేదరికం పోతద అని ఒక సందర్భంలో అన్నారని, కానీ అదే మీ జాతీయ అధ్యక్షుడు అన్య మతస్తుల పండుగకు వెళ్లాడు మరి మేము అడుగుతా ఉన్నాము అన్యమతస్తుల పండగకు వెళ్తే పేదరికం పోతదా అని నేను ఈ విధంగా గుర్తు చేస్తున్నాను.మీరు మాట్లాడే పద్ధతిలో మేము కూడా మాట్లాడవచ్చు కానీ మా భారతీయ జనతా పార్టీ ఒక సిద్ధాంతం గల పార్టీ సంస్కృతి సాంప్రదాయాలను పాటించే పార్టీ అందుకే మేము మాట్లాడలేకపో తున్నారు.పట్టణ ప్రాంతాలు కానీ గ్రామీణ ప్రాంతాలలో కానీ ప్రతి ఒక్క అభివృద్ధిలో కేంద్రం వాటా వస్తుంది రోడ్లు కానివ్వండి మురికి కాలువలు కానివ్వండి లైటింగ్స్ కానివ్వండి మరుగుదొడ్లు కానివ్వండి, స్మశాన వాటిక కానివ్వండి డంప్ యార్డు కానివ్వండి ఇలా ప్రతి దాంట్లో పట్టణ అభివృద్ధిలో గ్రామీణ అభివృద్ధిలో కేంద్రం వాటా ఉంది కేంద్రం సహాయ సహకారాలు ఉన్నాయి కరోనా సమయం నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం ఉచిత కరోనా వ్యాక్సిన్ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం.ఆర్టికల్ 370 లిఫ్ట్ ,సిఏఏ అమలు,నోట్ల రద్దు,జిఎస్టీ,ట్రిపుల్ తలాక్,వక్ఫ్ దౌర్జన్యాలు తద్వారా రద్దు ముస్లిం పేదలకి న్యాయం.నిరంతర రేషన్ బియ్యం,కిసాన్ సమ్మన్,కనీస మద్దతు ధర దేశవ్యాప్తంగా అన్ని పంటలకి,గ్రామ గ్రామాలకు పంచాయతీ లకి నిరంతర నిధులు రాష్ట్ర ప్రభుత్వా లకు దీటుగాఇంటింటికి మరుగు దొడ్లు, పేద వారికోసం ఎన్ఆర్ఈజిఎస్ ఉపాధి పథకం,పేదల ఆరోగ్యం కోసం ఆయుష్మా న్ భారత్, పేదల కి ఇంటింట గృహ జ్యోతి పథకం ,మహిళలకి సూక్ష్మ రుణాలు,అంగన్వాడీ సేవల విస్తరణపోషకాహార లోపం తీర్చడానికి ప్రత్యేక నిధులు,పథకాలు రక్షణ రంగం లో ఊహించని అభివృద్ధిపారిశ్రామిక రంగ అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన,ఆహార పదార్థాల ధరల నియంత్రణ,

ఎరువుల పై 50 % పైగా సబ్సిడీ,100 ల సంఖ్యలో కొత్త వైద్య శాలలు,పేదల కోసం లక్షల ఇళ్లు ప్రధాన ఆవాస యోజన పథకం ద్వారా ప్రధాని జన ఔషధీ ద్వారా పేదలకి తకువ ధరలో మందులు ఇంకా చాలా రకాలుగా పేదవారికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కాబట్టి కేంద్ర ప్రభుత్వాన్ని అనే ముందు ఒకసారి ఆలోచించి విమర్శించాలని లక్ష్మణ్ కుమార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,కో కన్వీనర్ బండారి లక్ష్మణ్ , సీనియర్ నాయకులు నలమసు వైకుంఠం,పల్లెర్ల సురేందర్ ,తిరుమందాస్ సత్యనారాయణ,దివిటీ శ్రీధర్, మండలోజి సూరజ్, వెలగందుల ప్రణీత్,అప్పం మల్లేష్ , అయ్యోరి మల్లేష్ ,శివ సాయి , భూమకంటి రాకేష్,కాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణాల వద్ద మోడీ చిత్రపటం ఏర్పాటు

## బీజేపీ శ్రేణులు



ధర్మపురి ఏప్రిల్ 05(వుదయం విలేకరి):పట్టణంలో శనివారం బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ప్రతి రేషన్ బియ్యం పంపిణీ చేసే చౌకదారుల దుకాణాలపై మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీ గురించి ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి కిలో బియ్యానికి 40 రూపాయలు అందిస్తున్నప్పటికీ ఈ తెలంగాణ ప్రభుత్వం కేవలం పది రూపాయలు చెల్లిస్తూ ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల బియ్యం ఇస్తున్న ట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నట్లు విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోలలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ఇస్తున్నట్లు 1 కిలో బియ్యం మాత్రమే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది అలాగే కరోనా సమయం నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నది కేవలం కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం మాత్రమే అని ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి దోనకొండ నరేష్,కో కన్వీ నర్ బండారి. లక్ష్మణ్, సీనియర్ నాయకులు నలమసు. వైకుంఠం, పల్లెర్ల. సురేందర్, తిరుమందాస్ సత్యనా రాయణ,నారవేణి.మూర్తి, దివిట్టి.శ్రీధర్,మండలోజీ సూరజ్, సంగి మాధవ్, బాకి రాజేష్, ఆనందాస్ నవీన్, వెలగందుల ప్రణీత్,అప్ప మల్లేష్,అయ్యోరి మల్లేష్,కశెట్టి శివ సాయి, కాశెట్టి హరీష్, బొమ్మ కంటి రాకేష్, కొండవీటి శివ తదితరులు పాల్గొన్నారు.

# కొమిరెడ్డి రాములకు నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) దివంగత మెట్ పల్లి మాజీ శాసనసభ్యులు కొమ్మిరెడ్డి రాములు ద్వితీయ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం.

మంత్రివర్యులు కొండా సురేఖ.



వరంగల్ ఈస్ట్, 05(వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చెపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం తూర్పు కోట కొత్తగడ్డ షాపు నెంబర్ 34 లో ప్రారంభోత్సవం కు ముఖ్య అతిధులుగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ చేతుల మీదుగా జరిగింది.

ఈ సందర్భంగా మంత్రివర్యులు, మేయర్, కలెక్టర్,కమీషనర్ లతో పాటు అధికారులను స్థానిక కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. టపాసులు, పూలు, డీజే సౌండ్స్ లతో స్వాగతం పలికారు. అనంతరం రేషన్ షాప్ కొబ్బరి కాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజాపాలన అందిస్తుందని ముఖ్యంగా ఫ్రీ బస్సు, ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు చేస్తూ ప్రజలకు అండగా ప్రభుత్వం పని చేస్తుందని భవిషత్తులో మరిన్ని పథకాలతో ప్రజలు అండగా ఉంటుందని. ప్రజలందరూ పనిచేసే ప్రభుత్వానికి సపోర్ట్ గా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యాశారదా, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తనజీ వాకాడే లతో పాటు ఎమ్మార్వో నాగేశ్వరావు, లతో పాటు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు, ఏసీపీ నందిరామ్ నాయకులు, సీఐ, ఎస్ ఐ లు,రేషన్ డీలర్ రాజబోయిన కుమార్ యాదవ్,అధికారులు, స్థానిక డివిజన్ అధ్యక్షులు,దూడయ్య, నాయకులు సంగరాబోయిన చందర్, బెడదా వీరన్న, రాంబాబు, కర్ణాకర్, కుమార్,కృష్ణ,రాజేష్, రాణి, రవీందర్ , శబ్బర్, ప్రవీణ్, చుక్క రాజు, ప్రతాప్,రాజు, బోలెషా, లతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలు,

(గద్వాల ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి)

లిడాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎస్సీ ఉపకులాల నాయకులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు ఆకుల రామచందర్ మరియు హెూలియ దాసరి సీనియర్ నాయకుడు చిన్ని కృష్ణ, హెూలియ దాసరి జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి, మరియు బేడ బుడగ జంగల గద్వాల జిల్లా యూత్ అధ్యక్షులు బాల రంగడు మరియు ఎల్లమ్మ వాళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రంగన్న ,స్వామి మరియు దోంబర జిల్లా సంఘం నుండి అధ్యక్షులు కృష్ణ, బైండ్ల జిల్లా సంఘం నుండి జిల్లా అధ్యక్షులు బైండ్ల పరుశరాముడు మరియు హెూలియ దాసరి టౌన్ అధ్యక్షులు ప్రవీణ్ మాల దాసరి సంఘం నుండి గుండన్న, ఆంజనేయులు తదితర ఉపకులాల వాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ 57 ఉపకులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల రామచందర్ మాట్లాడుతూ స్వతంత్రము వచ్చిఈన్ని సంవత్సరాలు అయినా మా 57 ఉప కులాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నాయి. కావున ఈ యొక్క ప్రభుత్వము మా 57 ఉపకులాలకు



ప్రత్యేక కార్పొరేషన్ కేటాయించి నిధులు సమకూర్చవలెను. మరియు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకంలో మా యొక్క 57 ఎస్సీ ఉపకులాలకు మొదట ప్రాధాన్యత ఇవ్వవలెనని ,ఈ సందర్భంగా అధికారులను కోరడమైనది. అదేవిధంగా మా యొక్క ఎస్సీ 57 ఉపకులాలో కొన్ని కులాలకు, కుల ధ్రువీకరణ పత్రాలు లలో జాప్యము జరుగుతుంది. కావున ఇట్టి విషయాన్ని అధికారులు గుర్తించి మా యొక్క ఉప కులాలకు కుల ధ్రువీకరణ పత్రాలు తొందరగా మంజూరు చేసి మా యొక్క అభివృద్ధికి తోడ్పడగలరని మనవి చేయుచున్నము.

# అవుట్డోర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



పరకాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): దళిత హక్కుల యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలో అమరధామంలో పరకాల రూరల్ అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం. బీహార్లో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతటా సమతా దివసుగా జరుపుకుంటారు పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారిగా వివక్షను ఎదుర్కొన్నారు అలాగే విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారు. ఇది సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొన్న మహెూన్నత వ్యక్తి. అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహెూన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అలాంటి మహెూన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ బాపిరెడ్డి సంతోష్ సతీష్ రాంబాబు గోపికృష్ణ రవి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు,

జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి)

శనివారంనాడు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... “సామాజిక న్యాయం, సమానత్వం కోసం అట్టడుగు వర్గాల తరపున అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా, ఆయనకు నా హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ గారు భారతదేశ రాజకీయాల్లో ఎంతో ప్రభావవంతమైన నాయకుడు మాత్రమే కాకుండా, నిస్వార్థ సేవకు, న్యాయ పోరాటానికి ప్రతీక అని, సామాజిక శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి, నిస్వార్థంగా కొనసాగించిన ఉద్యమాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు, అణగారిన వర్గాల శబ్దంగా, వారికి వేదికగా నిలిచిన వ్యక్తిగా, ఆయన తన జీవితాన్ని న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి అంకితమిచ్చారని, 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, జగ్జీవన్ రామ్ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ సభలో సభ్యుడైనట్లు తెలిపారు. ఆయన లోక్‌సభ (భారత పార్లమెంటు దిగువ సభ) సభ్యుడిగా పనిచేసి కార్మిక, వ్యవసాయం మరియు రక్షణ మంత్రిత్వ శాఖలను నిర్వహించినట్లు, తన మేధస్సు, దృఢ సంకల్పం, ప్రజల పట్ల నిబద్ధత కారణంగా కేంద్ర మంత్రివర్గంలో దీర్ఘకాలం పాటు సేవలందించిన అరుదైన నాయకుడని వివరించారు. ఈ రోజు, ఆయన జయంతిని పురస్కరించుకుని మనందరం ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక సమానత్వం, ఐక్యత, విలువలను పాటించాలని, ఆయన చూపిన మార్గం, ఇచ్చిన సందేశం మనకు నిరంతర స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ%ాా% బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. “ఆయన ఆశయాలు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలిచాయి. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, న్యాయం మరియు సమానత్వానికి నిలువెత్తు ప్రాతినిధ్యంగా నిలిచారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాజిక ఉద్యమ నాయకుడు మాత్రమే కాక, భారత రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ %ాా%. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రజా ప్రతినిధిగా తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ఆయనను ఆదర్శంగా యువత ముందుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి పి. వి. శ్రావణ్ కుమార్, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఈ డి రామ్ లాల్ , ఎ ఎస్ డబ్ల్యూ వో శ్రీకర్ రెడ్డి,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అండ.!



వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి) : ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి కొండూరు కేశవాపురం , జింకురాం తండా, కొత్తూరు, సన్నూరు, కిష్టాపురం, మొరిపిరాల ఆ గ్రామాలను సందర్శించి ఆ కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల నాయకులుతాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,బందెల బాలరాజ్, సిలువేరు సాయి గౌడ్ , మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కర్ర రవీందర్ రెడ్డి, అన్నమయ్య, సుందర్ నాయక్, కందికట్ల స్వామి, నల్ల మాస సారయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్,సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, భాష బోయిన సుధాకర్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, కోలా సంపత్,ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బనిసింహాద్రి,బల్లెంయాదగిరి,జలగం రవి, ఉబ్బని కిషోర్,గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మ లు

– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి




హసన్ పర్తి, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. శనివారం రోజున హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శాఖ మహాసభ గిన్నారపు రాజు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేలి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం దేశ పురోగతి కోసం అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు అనంతరం బికెఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించి జిల్లా మహాసభలకు సన్నద్ధం అవుదామని తెలిపారు.

అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణిగుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్, ఎన్. శ్రీనాథ్, ఏ. కొమురెల్లి, ఏ. నరేష్, జి. రాజు, సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యంను ఎన్నుకొనడం జరిగినది. కమిటీ సభ్యులుగా సురేష్, చిన్ని, శ్రావణ్, రాజయ్య, రవి, కవిత, శాంతాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సంఘ సంస్కరణ కర్త బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి




వరంగల్ /రాయపర్తి ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి) :స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్థానిక ఎస్సై కొంగ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కలిసి ఆ మహనీయుడికిఈ ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి కొయ్యాడ చంద్రమోహన్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ రాజయ్య ,మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బందెల బాలరాజ్, ఐత సాంబయ్య, గారే బిక్షపతి ,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, సిలువేరు సాయి గౌడ్,ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, కోలా సంపత్,ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, జలగం రవి, ఉబ్బని కిషోర్, గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత బాబూ జగ్జీవన్ రావ్.

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి.

బెజ్జూర్ ఏప్రిల్ 5 ( వుదయం ప్రతినిధి) బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం దళిత జాతి ముద్దు బిడ్డ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్117 జయంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి మాట్లాడుతూబాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసా ధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబూ జగ్జీవన్ రావ్ అన్నారు.జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి. ఒక సామాన్య రైతు కుటుంబం లో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతి దేవి. బీహార్‌లోని షాహ బాద్ ఇప్పుడు భోజ్‌పూర్, జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ ,ఎస్టి మోర్చా అధ్యక్షులు మేస్త్రం రాజారాం, మాజీ సర్పంచ్ గూడా రాకేష్, మాజీ ఎంపిటిసి ఎలాది నారాయణ, బెనికి శ్యాంసుందర్ , చిప్పకుర్తి వెంకటి, డోకే మహేష్ ,లింగం పద్మాకర్ ,పురుషోత్తం ,శ్రావణ్ గౌడ్ నీకూరి రమేష్,శంకర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక లో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



కొండపాక ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): స్వాతంత్ర సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రాం 118వ జన్మదినం పురస్కరించుకొని కొండపాక మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పాటు పడిన మహనీయుడు అయిన జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన దారిలో నడుస్తూ కుల మతాలకతీతంగా అందరం సమానమే అనే సహృద్భావంతో దేశ ఉన్నతికి తోడ్పడాలి నేటి యువత అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ , సిద్దిపేట జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, ఉపసర్పంచ్ నరసింగారావు, ఆత్మ కమిటీ సభ్యులు డైరెక్టర్లు దుంపలపల్లిశ్రావన్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ కుంచెం రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.